క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కలువాయి: మండల కేంద్రంలో రూ.60 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్ల పనులకు జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, పీఏసీఎస్ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని మూడు సచివాలయాలకు ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించి, ఆయా వీధుల్లో సిమెంటు రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

వేడుకగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్పస్వామి ఊరేగింపు

గూడూరురూరల్: పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి పడి పూజ వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజనలో సుమారు 500 మంది అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం అయ్యప్పస్వామితో పాటు గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి వార్ల విగ్రహాలను ట్రాక్టర్‌పై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అగ్రహారపేట వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు ఎం అమర్‌నాథ్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఎస్ సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం



చిల్లకూరు: తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం చండీహోమం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణల నడుమ హోమం నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్‌పర్సన్ సీ ఇంద్రసేనమ్మ మాట్లాడుతూ లోకకల్యాణార్థం చండీ హోమం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్తీక మాసంలో చండీహోమం చేయడంతో మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి డీ చంద్రశేఖరరెడ్డి, మంజులమ్మ, డీ సాయికృష్ణారెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.

కార్తీక దీపం.. భక్త జన శోభితం

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని గూడూరు డివిజన్‌లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, తమ భక్తిని చాటుకున్నారు. ఆలయాల్లో పూజలు చేసి, తమని పునీతులు చేయాలని వేడుకున్నారు.

- భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు



రాపూరు: పెంచలకోనలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



నాయుడుపేటటౌన్: జంబుకేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు

దక్కిలి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శైవక్షేత్రాలులో భక్తులు కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు పూజలు చేశారు. స్తంభాలగిరీశ్వరయ్యస్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు స్వామి వారు, అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. అలాగే మండలంలోని దగ్గవోలు నాగలింగేశ్వరస్వామి, వడ్ల మోపూరులోని శివాలయం, మార్లగుంట, వెలికల్లు శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు.

శివనామస్మరణలతో మార్మోగిన కోన

సైదాపురం : జోరున వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా రెండో సోమవారం సందర్భంగా భక్తుల శివనామస్మరణలతో సిద్దలయ్య కోన మార్మోగింది. సైదాపురం సమీపంలోని సిద్దలయ్య కోనలో అధిక సంఖ్యలో మహిళ భక్తులు దీపారాధన చేసి, శివపార్వతులకు ప్రత్యేకపూజలు చేశారు. సిద్దలయ్యకోనలో ఉన్న శ్రీనవకోటి, నవనాథుల సిద్దలయ్యతో పాటు వారి ప్రియశిష్యులైన సారంగధురుడికి పాలాభిషేకం చేశారు.

మల్లాం ఆలయంలో..

చిట్టమూరు: మండలంలోని మల్లాంలో ఉన్న కామాక్షీదేవి సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆకాశ దీప దర్శనం, ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేశారు. ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ అర్చకుడు గూడలి సుధీర్ శర్మ ఆధ్వర్యంలో ఏకాదశి రుద్రాభిషేకం చేశారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని స్వర్ణముఖీ నదీతీరంలో ఉన్న ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం రాత్రి ఆకాశ దీపం వెలిగించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు బాలాజీ స్వామి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని కాశీ విశేశ్వరస్వామి ఆలయం, జంబుకేశ్వర స్వామి, షణ్ముగ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంల్లో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, మొక్కులు తీర్చుకున్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

చిల్లకూరు: మండలంలోని కలవకొండలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాసంలోని రెండో సోమవారం పురస్కరించుకుని కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయంలో కార్తీక దీపాలను వెలగించారు.

భక్తులతో కిక్కిరిసిన శివాలయం

రాపూరు: మండల కేంద్రంలోని శివాలయం భక్తులతో కిక్కిరిసింది. రామనాథేశ్వరస్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చనసేవ, పూలంగిసేవ నిర్వహించారు. శివాలయానికి చేరుకున్న భక్తులు కార్తీక దీపాలను వెలిలగించి కార్తీక దామోదరుని అర్చించి, ఉపావాస దీక్షను విరమించారు. అలాగే పెంచలకోనలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేశారు.



నాయుడుపేటటౌన్: నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో..



చిల్లకూరు: కోనేరులో కార్తీక దీపాలను వదిలి మొక్కుకుంటున్న మహిళలు



రాపూరు: శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



సైదాపురం: దీపారాధనలు చేస్తున్న మహిళలు

పేదల కోసమే నవరత్నాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

కోట: పేదల కోసం నవరత్నాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ మేరగ మురళీధర్ కోరారు. కోట-1 సచివాలయం పరిధిలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేరిగ మురళీధర్ హాజరై, సచివాలయంలో ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించారు. దళితవాడలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ వినోద్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పీ సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ఇంటింటా వెలుగులు

వాకాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే ఇంటింటా వెలుగులు నిండాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖరరెడ్డి అన్నారు. మండలంలోని కొండూరు సచివాలయం వద్ద సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కే దామోదర్‌రెడ్డి , అజిత్‌రెడ్డి, కోటిరెడ్డి, మధురెడ్డి, వెంకటరమణయ్య, నాగభూషణమ్మ, కిరణ్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

అందరం అండగా నిలవాలి

నాయుడుపేట: ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరం అండగా నిలవాలని ఎంపీపీ ధనలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతిరెడ్డి కోరారు. మండలంలోని మేనకూరు సచివాలయం వద్ద సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పథకాల ప్రచార బోర్డును ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో జెండాను ఎగురవేశారు. గ్రామ సర్పంచ్ సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎంఎల్‌ఓ మహమ్మద్, పంచాయతీ కార్యదర్శి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడి సేవలో టీటీడీ చైర్మన్ భూమన



పెంచలకోనలో ధ్వజ స్తంభానికి నమస్కరిస్తున్న భూమన కరుణాకరరెడ్డి

రాపూరు: మండలంలోని పెంచలకోనలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసింహస్వామివారిని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి సోమవారం దర్శించుకున్నా రు. ఆయనకు దేవస్థానం సిబ్బంది పూర్ణకుంభం స్వా గతం పలికి, లక్ష్మీనరసింహస్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. తరువాత నిత్యకల్యాణ మండపంలో భూమన కరుణాకర రెడ్డికి లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వేదపండితుల ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు సీతారామయ్యస్వామి, పెంచలయ్యస్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే భూమన కరుణాకర్‌రెడ్డిని జేసీఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, పార్టీ మండల మాజీ కన్వీనర్ కే మధుసూధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, శాలువాలతో సత్కరించారు.

మత్స్యకారులకు హెచ్చరికలు జారీ

చిల్లకూరు: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు మరో రెండు రోజులు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేసినట్లు మత్స్యశాఖాధికారి రఘుబాబు తెలిపారు. మండలంలోని తీర గ్రామమైన గుమ్మళ్లదిబ్బ సమీపంలో ఉన్న బోట్ల రేవులో పరిస్థితిని సోమవారం స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులతో కలసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు ఎక్కువగా కురుస్తున్న క్రమంలో ఇప్పటికే సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నా మని చెప్పారు. అయినప్పటికీ ఎవరైనా మత్స్యకారులు తెలియకుండా వేటకు వెళ్లే అవకాశం ఉందనే క్రమంలో ఆయా గ్రామాల్లోని పెదకాపుల ద్వారా దురాయి వేయించేలా చర్యలు చేపడుతున్నామన్నా రు. ఆయన వెంట సర్పంచ్ నెల్లిపూడి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి గరుడయ్య పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి



నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్‌ఐ

గూడూరురూరల్: మండలంలోని చెన్నూరు సమీపంలో పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు దాడి చేసి 10 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్ కథనం మేరకు.. చెన్నూరు సమీపంలోని పొలాల్లో గత కొంత కాలంగా గుట్టుచప్పడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఎస్‌ఐ తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఆ సమయంలో అక్కడ పేకాట ఆడుతున్న పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.14,500 నగదు, ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు ఆర్‌వీ రాజు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

భూములు కేటాయించండి



మీడియాతో మాట్లాడుతున్న ఈఓ

దక్కిలి: భక్తుల సౌకర్యార్థం స్తంభాల గిరీశ్వరయ్య స్వామి ఆలయానికి భూములు కేటాయించాలని ఈఓ శ్రీధర్‌నాయుడు కోరారు. సోమవారం దేవునివెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయానికి ప్రత్యేకంగా భూములు లేవని, 2009లో రెవెన్యూ శాఖ 42, 46 సర్వే నంబర్లలో 4 ఎకరాల 98 సెంట్లు భూమిని టూరిజం శాఖకు అప్పగించారన్నారు. 77 సర్వే నెంబర్‌లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ, వాహనాల పార్కింగ్ కోసం ఇవ్వాలని పలుసార్లుగా అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆలయ కమిటీ మాజీ సభ్యుడు కే శ్రీనివాసులు మాట్లాడుతూ 42, 46, 77 సర్వే నంబర్లలోని భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, వాటిని స్వాధీనం చేసుకుని, స్తంభాలగిరీశ్వరయ్యస్వామి ఆలయం పేరున పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు కే బాలకృష్ణ, వేముల శివరాజా, ఎస్ పుల్లయ్య పాల్గొన్నారు.

పలు మండలాల్లో జోరువాన



నాయుడుపేటటౌన్: వర్షానికి జలమైన ప్రధాన వీధి

సైదాపురం: మండలంలో సోమవారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుండటంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు. సైదాపురంలోని కైవల్యానది జోరుగా ప్రవహిస్తుంది.

డీవీ సత్రంలో..

దొరవారిసత్రం: మండలంలో సోమవారం మధ్యాహ్నం సుమారు గంట పాటు భారీ వర్షం కురిసింది. నాలుగు రోజులగా కురుస్తున్న వానలకు చెరువుల్లో సాగు నీళ్ల చేరుతున్నాయి.

నాయుడుపేటలో...

నాయుడుపేటటౌన్: ఎడతెరపిలేని వర్షం కురుస్తుంది. పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలైన విన్నమాల రోడ్డు, రాజగోపాలపురం, గరిడీ వీధి, రావువారివీధి, ఎల్‌ఏసాగరం, పాత, కొత్త బీడీ కాలనీల్లో వర్షపునీరు భారీగా చేరింది.

గూడూరులో..

గూడూరురూరల్: మండలంలో సోమవారం కురిసిన వర్షాలకు రోడ్లు జలమయం అయ్యాయి. రైతు లు వ్యవసాయ పనులను ముమ్మరం చేసేందుకు వీలు కలిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బీచ్‌లో గల్లంతైన యువకుడి మృతి



రుషిక్(ఫైల్)

వాకాడు: మండలం, తూపిలిపాళెం సముద్ర తీరంలో సరదాగా స్నానమాచరించడానికి వచ్చిన నలుగురు యువకుల్లో ఒకరు గల్లంతై మృత్యువాత పడ్డాడు. వాకాడు పోలీసుల కథనం.. ఓజిలి మండలం, రాజుపాళెం గ్రామానికి చెందిన శ్రీపతి రుషిక్(20) తన నలుగురు స్నేహితులతో కలిసి ఈనెల 25న ఆటోలో స్నానాల కోసం తూపిలిపాళెం వచ్చారు. అల్పపీడనం కారణంగా సముద్రంలో అలల తాకిడి ఎక్కువగా ఉంది. దీన్ని గమనించక ఆ నలుగురు యువకులు సముద్రంలో స్నానాలకు దిగారు. ఈ సమయంలో రుషిక్ అలల తాకిడికి గల్లంతయ్యాడు. 40 గంటల పాటు కుటుంబ సభ్యులు, పోలీసులు, మెరైన సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం తెల్లవారు జామున శవమై ఒడ్డుకు కొట్టుకొచ్చాడు. వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాలిరెడ్డిపాళెం ఆస్పత్రికి తరలించారు.

వైభవంగా ఏకోత్తర సహస్ర కలశాభిషేకం



హోమ పూజలు చేస్తున్న అర్చకులు



పెంచలకోనలో ఏర్పాటు చేసిన 1001 కలశాలు

రాపూరు : మండలంలోని పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం ఏకోత్తర సహస్ర కలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు శ్రీవారి అలంకార మండపంలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి,ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి, సుదర్శన అళ్వార్ ఉత్సవమూర్తులను పీఠంపై కొలువుతీర్చి, 1001 కలశాలను ఏ ర్పాటు చేసి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, తేనె, పసుపు, కుంకుమ, నారికేళ జలం, చందనం, నెయ్యితో అభిషేకాలు చే శారు. తరువాత 1001 కలశాల్లో ఉంచిన నది, సముద్రం, బావినీరు, చెరుకు రసం, అడవి చెట్ల కషాయంతో స్వామి అమ్మవార్లు, సుదర్శన చక్రాల కు అభిషేకం చేశారు. రాత్రి స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై కొలువుదీర్చి కార్తీక దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ జనార్ధన్‌రెడ్డి, ప్రధాన అర్చకులు పెంచలయ్యస్వామి, సీతారామయ్యస్వామి, అర్చకులు శశిస్వామి, వినోద్‌స్వామి, వర్ధన్‌స్వామి, నాగరాజస్వామి పాల్గొన్నారు.

నిరు పేదల కూలీల ఇంట చీకటి



గాయపడిన వ్యక్తికి చికిత్స చేస్తున్న వైద్యసిబ్బంది

దక్కిలి: వరి యాతల కూలి పనులకు వెళ్లి మరో పది నిమిషాల్లో తమ ఇంటికి చేరుకునే సమయంలో మృత్యువు మరో వాహనం రూపంలో కబళించింది. కూలీల కుటుంబాల ఇంట కన్నీళ్లను మిగిల్చింది. దక్కిలి మండలంలోని వెలికల్లు వద్ద రాత్రి 9 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో 15 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం రాపూరు, పొదలకూరు ఆస్పత్రులకు తరలించారు. ఘటనా స్థలంలో క్షతగాత్రుల అరుపులు, అర్తనాదాలతో ఆప్రాంతమంతా దద్దరిల్లింది. వారిని వెంటనే 108 వాహనంలో రాపూరు, పొదలకూరు ఆస్పత్రులకు తరలించారు.

జోరేపల్లెలో విషాదం

ఈ ప్రమాదంలో మరణించిన రాపూరు మండలం జోరేపల్లెకు చెందిన గుండాల వెంకటేశ్వర్లు దక్కిలిలో ఓ ప్రైవేట్ వ్యక్తి వద్ద లైటింగ్ పనులు చేస్తు జీవనం సాగించే వాడు. ప్రమాదంలో గాయపడిన వెంకటేశ్వర్లును మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రాపూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన విశాఖ (45) మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన వాహనాలు



విశాఖ, వెంకటేశ్వర్లు మృతదేహాలు



ఆస్పత్రిలో క్షతగాత్రులు

జగనన్నతోనే సంక్షేమం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

సూళ్లూరుపేట రూరల్: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సూళ్లూరుపేట మండలంలోని మంగానెల్లూరు సచివాలయం పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను అవిష్కరించి, సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు బద్దెపూడి మోహన్‌రెడ్డి, వడేం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి

నాయుడుపేటటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం కోరారు. నాయుడుపేటలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర చరిత్రలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారుల్లో క్రీడాప్రతిభను వెలికితీస్తున్నారని చెప్పారు. డిసెంబర్ 15 తేదీ నుంచి జరగనున్న ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడానికి క్రీడాకారులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని సచివాలయల పరిధిలో ఉన్న వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలసి క్రీడాకారులను చైతన్యపరచాలన్నారు.